నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
02.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
30 అక్టోబర్ 2024
పేజీలు 8

**ఈ-శ్రమ్**

అసంఘటిత రంగ కార్మికుల కోసం ఈ-శ్రమ్ పోర్టల్‌ను కార్మిక ఉపాధి కల్పన మంత్రి మన్సుఖ్ మాండవీయ ప్రారంభించారు. ఆ కార్మికుల ఇబ్బందులను అన్నింటినీ పరిష్కరించే వేదికగా ఇది నిలువనుంది. ప్రభుత్వ పథకాలను ఈ పోర్టల్ ద్వారా విని యోగించుకొనేందుకు అవకాశం ఉంటుంది. సామాజిక భద్రత, సంక్షేమమే ప్రధానంగా ఈ పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చారు.

# తలల లెక్కింపు నిష్పత్తి పద్ధతిని ప్రతిపాదించినవారు?

గ్రూప్స్ ప్రత్యేకం
**ఎకానమీ**



**1. ప్రపంచ ఆకలి సూచీ-2024లో సరైన అంశాలను గుర్తించండి?**
ఎ. ఈ సూచీలో 127 దేశాల్లో భారత్ 105వ స్థానంలో ఉంది. 27.3 స్కోరుతో భారత్ తీవ్రమైన ఆకలిని సూచిస్తుంది
బి. ఈ సూచీలో టాప్ 5 బెస్ట్ దేశాలు- బెలారస్, బోస్నియా హెర్జ్‌గోవినా, చిలీ, చైనా, కోస్టారికా
సి. ఈ సూచీలో చివరి 5 దేశాలు- సోమాలియా, యెమెన్, చాద్, మడగాస్కర్, కాంగో రిపబ్లిక్
డి. ఈ సూచీని 2006లో ప్రారంభించారు
1) ఎ, సి 2) బి, సి, డి
3) ఎ, డి 4) పైవన్నీ

**2. అర్థశాస్త్రంలో నోబెల్ బహుమతికి సంబంధించి సరైనవి?**
ఎ. డారెన్ అసిమోగ్లు, సైమన్ జాన్సన్, జేమ్స్ రాబిన్సన్‌లకు 2024లో ఈ పురస్కారం లభించింది
బి. 2024లో ముగ్గురికి నోబెల్ రావడానికి కారణం దేశాల మధ్య సంపదలో ఉన్న అసమానతలపై పరిశోధనలు చేశారు
సి. భారతదేశంలో అర్థశాస్త్రంలో నోబెల్ పొందిన మొదటి ఆర్థికవేత్త అమర్త్యసేన్
డి. 1969 నుంచి అర్థశాస్త్రంలో ఈ పురస్కారాన్ని ఇస్తున్నారు
1) ఎ, బి, సి 2) అన్నీ సరైనవే
3) బి, సి, డి 4) ఎ, సి, డి

**3. 2024 అక్టోబర్‌లో ఏ ప్రభుత్వ రంగ సంస్థకు మహారత్న హోదా దక్కింది?**
1) హిందుస్థాన్ ఏరోనాటికల్ లిమిటెడ్ (హెచ్ఏఎల్)
2) ఇంజినీర్స్ ఇండియా లిమిటెడ్
3) కంటెయినర్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్
4) భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్

**4. కింది వాటిలో ఏది సరైనది కాదు?**
1) పేదరిక అంచనాపై నిపుణుల బృందం (టెండుల్కర్) రాష్ట్ర స్థాయి గ్రామీణ, పట్టణ పేదరికాన్ని సూచించడానికి అఖిల భారత పట్టణ దారిద్ర్యరేఖ బాస్కెట్‌ను రిఫరెన్సుగా ఉపయోగించింది
2) పేదరిక అంచనాపై నిపుణుల బృందం (రంగరాజన్) ప్రత్యేక అఖిల భారత గ్రామీణ, పట్టణ దారిద్ర్య బాస్కెట్ రేఖలను కలిగి ఉండటం, రాష్ట్ర స్థాయి గ్రామీణ, పట్టణ అంచనాలను వీటి నుంచి పొందే పద్ధతిని తిరిగి చేపట్టింది
3) పేదరికాన్ని కొలవడానికి గల పద్ధతులు గృహాల వినియోగ వ్యయంపై ఎన్ఎస్ఎస్ఓ నమూనా సర్వేలపై ఆధారపడ్డాయి
4) సాంఘిక సేవలపై ప్రభుత్వ వ్యయం రూపకల్పన ద్వారా ఎన్ఎస్ఎస్ఓ వినియోగదారుల వ్యయ సర్వేల్లో సంగ్రహించబడుతుంది. వీటి నుంచి పొందిన దారిద్ర్య రేఖ వాస్తవంగా వినియోగించే సేవల స్థాయిని చూపిస్తుంది

**5. ఎన్‌సీ సక్సేనా కమిటీకి సంబంధించి కింది వాటిలో సరైనవి?**
ఎ. దీన్ని గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసింది
బి. దారిద్ర్య రేఖను నిర్వచించడానికి ఆర్థిక మంత్రిత్వ శాఖ దీన్ని ఏర్పాటు చేసింది
సి. బీపీఎల్ కుటుంబాలను గుర్తించడానికి కొత్త పద్ధతిని ప్రతిపాదించడానికి ఇది ఏర్పాటయ్యింది
1) ఎ, బి 2) ఎ, సి
3) బి, సి 4) ఎ, బి, సి

**6. పేదరికానికి సంబంధించి కింది వాటిలో సరైనవి?**
ఎ. సామాజిక దృగ్విషయమైన పేదరికంలో తమ కనీస జీవితావసరాలను తీర్చుకోలేని స్థితిలో సమాజంలోని ప్రజలు ఉంటారు
బి. ప్రతి పేద వ్యక్తి ఆదాయాన్ని దారిద్ర్య రేఖ సూచించే ఆదాయానికి సమానమయ్యే వరకు బదిలీ చేసే చర్యను పేదరిక వ్యత్యాసం తెలియజేస్తుంది
సి. కనీస భౌతిక జీవన వ్యయాన్ని లేదా ఆదాయాన్ని కూడా పొందలేని ప్రజల స్థితిని సాపేక్ష వ్యయంగా చెప్పవచ్చు
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

**7. పేదరికాన్ని లెక్కించే పద్ధతులను జతపర్చండి?**

| | |
|---|---|
| ఎ. సేన్ ఇండెక్స్ | 1. మార్టిన్ రావెల్లిన్, గౌరవ్ దత్ |
| బి. పేదరిక అంతర సూచీ | 2. అమర్త్యసేన్ |
| సి. తలల లెక్కింపు నిష్పత్తి పద్ధతి | 3. నీలకంఠ రథ్, దండేకర్ |

1) ఎ-1, బి-2, సి-3
2) ఎ-2, బి-1, సి-3
3) ఎ-2, బి-3, సి-1
4) ఎ-3, బి-2, సి-1

**8. 2006లో ప్రవేశ పెట్టిన జాతీయ గ్రామీణ ఉపాధి పథకం నిజాలను పరిశీలించండి?**
ఎ. నైపుణ్యం లేనివారికి 100 రోజుల ఉపాధి గ్యారంటీ పథకం
బి. గ్రామీణ ప్రాంతాల రక్షణ అనేది ఈ పథకం ముఖ్య లక్ష్యం
సి. ఈ పథకం అమలుకు గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ బాధ్యత వహిస్తుంది
డి. మహిళ, పురుషుల కూలీలకు సమాన వేతన రేటును చెల్లించాలి
ఇ. 2023-24లో ఈ పథకంలో భారత్ మొత్తంలో మహిళల భాగస్వామ్య రేటు 58.9 శాతంగా ఉంది
1) ఎ, బి, సి, డి 2) ఎ, సి, డి, ఇ
3) అన్నీ సరైనవే 4) బి, సి, డి, ఇ

**9. స్వర్ణ జయంతి గ్రామ స్వరోజ్‌గార్ యోజన పథకంలో విలీనం కాని పథకాన్ని గుర్తించండి?**
ఎ. IRDP బి. TRYSEM
సి. DWACRA డి. NREP
ఇ. MWC ఎఫ్. JGSY
జి. GKY హెచ్. SITRA
1) డి, ఎఫ్ 2) డి, జి
3) డి, జి, హెచ్ 4) డి, ఎఫ్, జి

**10. వివిధ సూచికల్లో ప్రపంచంలో భారత్ స్థానాన్ని గుర్తించండి?**

| | |
|---|---|
| ఎ. కరప్షన్ పర్‌సెప్షన్ ఇండెక్స్-2023 | 1. 134 |
| బి. గ్లోబల్ జండర్ గ్యాప్ ఇండెక్స్- 2024 | 2. 129 |
| సి. వరల్డ్ హ్యాపీనెస్ ఇండెక్స్- 2024 | 3. 93 |
| డి. హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్- 2023 | 4. 126 |

1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-3, బి-4, సి-2, డి-1
3) ఎ-3, బి-2, సి-4, డి-1
4) ఎ-3, బి-2, సి-1, డి-4

**11. కింది వాటిని జతపర్చండి?**

| కమిటీ | పేదరిక శాతం |
|---|---|
| ఎ. పీడీ ఓజా | 1. 44 |
| బి. దండేకర్, రథ్ | 2. 41 |
| సి. రంగరాజన్ | 3. 29.5 |

1) ఎ-1, బి-2, సి-3
2) ఎ-1, బి-3, సి-2
3) ఎ-2, బి-1, సి-3
4) ఎ-2, బి-3, సి-1

**12. కింది వాటిలో సరైనదాన్ని గుర్తించండి?**
ఎ. ప్రపంచ బ్యాంక్ తలసరి ఆదాయం ఆధారం చేసుకొని ప్రపంచ దేశాలను 4 రకాలుగా విభజించింది
బి. 2023లో ఇండియా తలసరి ఆదాయం 2484 డాలర్లు
సి. ప్రపంచ బ్యాంక్ తలసరి ఆదాయం ఆధారంగా భారత్ దిగువ మధ్యస్థ ఆదాయ దేశంగా గుర్తించింది
1) బి, సి 2) ఎ, సి
3) ఎ, బి 4) పైవన్నీ సరైనవే

**13. నిరుద్యోగ కొలమాన పద్ధతులపై అధ్యయనం చేసిన బీ భగవతి కమిటీ (1973)లో సరైన అంశాలను గుర్తించండి?**
ఎ. వారం రోజుల్లో 14 గంటలు లేదా అంతకంటే తక్కువ ఉపాధి పొందేవారు- నిరుద్యోగి
బి. వారం రోజుల్లో 14 నుంచి 28 గంటల్లోపు ఉపాధి పొందేవారు- అల్ప నిరుద్యోగి
సి. వారం రోజుల్లో 28 గంటల కంటే ఎక్కువ ఉపాధి పొందేవారు- ఉద్యోగి
1) పైవన్నీ సరైనవే 2) ఎ, బి
3) బి, సి 4) ఎ, సి

**14. కింది పథకాలు, సంవత్సరాలను జతపర్చండి?**

| | |
|---|---|
| ఎ. మహిళా సమృద్ధి యోజన | 1. 2002 |
| బి. స్వధార్ | 2. 1993 |
| సి. ఉజ్వల | 3. 2007 |
| డి. సబల | 4. 2011 |
| ఇ. కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ | 5. 2004 |

1) ఎ-1, బి-2, సి-3, డి-4, ఇ-5
2) ఎ-2, బి-1, సి-4, డి-3, ఇ-5
3) ఎ-2, బి-1, సి-3, డి-4, ఇ-5
4) ఎ-2, బి-3, సి-4, డి-1, ఇ-5

**15. కింది కమిటీలను వరుస క్రమంలో అమర్చండి?**
ఎ. దత్తు కమిటీ
బి. పాండే కమిషన్
సి. రఘురాం రాజన్ కమిటీ
డి. వాంఛూ కమిటీ
1) ఎ, బి, సి, డి 2) ఎ, డి, బి, సి
3) ఎ, బి, డి, సి 4) ఎ, సి, బి, డి

**16. భూ సేకరణ చట్టం-2013కు సంబంధించి సరైన వ్యాఖ్యలను గుర్తించండి?**
ఎ. 2 లేదా 3 పంటలు పండే భూములు సేకరించరాదు
బి. ఈ చట్టంలో పీపీపీ అయితే 70 శాతం, ప్రైవేట్ ప్రాజెక్టులకు 70 శాతం ఆ ప్రాంత ప్రజల అంగీకారం తప్పనిసరి
సి. సామాజిక ప్రభావ అంచనా తప్పనిసరి
డి. నష్ట పరిహారం గ్రామీణ ప్రాంతాల్లో 4 రెట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 రెట్లు ఎక్కువగా చెల్లించాలి
1) అన్నీ సరైనవే 2) ఎ, బి, సి
3) బి, సి, డి 4) ఎ, సి, డి

**17. ప్రాంతీయతత్వం, వేర్పాటువాద ఉద్యమాలను జతపర్చండి?**

| | |
|---|---|
| ఎ. కుకీల్యాండ్ | 1. మణిపూర్ |
| బి. మిథిలాంచల్ | 2. బీహార్ |
| సి. అవధ్‌ప్రదేశ్ | 3. యూపీ |
| డి. విదర్భ | 4. మహారాష్ట్ర |

1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-2, బి-1, సి-3, డి-4
3) ఎ-1, బి-3, సి-2, డి-4
4) ఎ-3, బి-2, సి-1, డి-4

**18. 1951లో దేశంలో పట్టణ ప్రాంతాల్లో నివసించే ప్రజలు ఏ అనుపాతంలో ఉన్నారు?**
1) ప్రతి ఆరుగురు వ్యక్తుల్లో ఒకరు
2) ప్రతి ముగ్గురు వ్యక్తుల్లో ఒకరు
3) ప్రతి నలుగురు వ్యక్తుల్లో ఒకరు
4) ప్రతి ఐదుగురు వ్యక్తుల్లో ఒకరు

**19. ఆయుష్మాన్ భారత్‌లోని హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్ల సేవల్లో సరైనవి గుర్తించండి?**
ఎ. గర్భధారణ, ప్రసవ సమయంలో సంరక్షణ
బి. అంటువ్యాధుల నివారణ
సి. ప్రాథమిక నోటి ఆరోగ్య సంరక్షణ
డి. మానసిక ఆరోగ్య వ్యాధి స్క్రీనింగ్, ప్రాథమిక నిర్వహణ
1) ఎ 2) బి, సి
3) ఎ, బి, సి, డి 4) ఎ, బి

**20. జనన ప్రదేశం అనే భావన ప్రకారం 2011లో 44 కోట్లకు పైగా ప్రజలు అంతర్గత వలసదారులుగా ఉన్నారు. కానీ సుమారు 6.2 కోట్ల మంది ప్రజలు తాము జన్మించిన రాష్ట్రంలో నివసించడం లేదు. ఈ విషయం దేన్ని సూచిస్తుంది?**
1) అంతర్రాష్ట్ర (రాష్ట్రం లోపల) వలసలు చాలా ఎక్కువ, అంతర్రాష్ట్ర (రాష్ట్రం వెలుపల నుంచి) వలసలు తక్కువ
2) అంతర్రాష్ట్ర (రాష్ట్రం లోపల) వలసలు చాలా తక్కువ, అంతర్రాష్ట్ర (రాష్ట్రం వెలుపల నుంచి) వలసలు ఎక్కువ
3) అంతర్రాష్ట్ర (రాష్ట్రం లోపల), అంతర్రాష్ట్ర (రాష్ట్రం వెలుపల నుంచి) వలసలు రెండూ చాలా తక్కువ
4) అంతర్రాష్ట్ర (రాష్ట్రం లోపల), అంతర్రాష్ట్ర (రాష్ట్రం వెలుపల నుంచి) వలసలు రెండూ చాలా ఎక్కువ

**21. పట్టణ జనాభా పెరుగుదలకు సంబంధించి ఏ భాగం సరైనది కాదు?**
1) జాతీయ వృద్ధి
2) గ్రామాల నుంచి పట్టణానికి వలసలు
3) గ్రామీణ ఆవాసాలు అనేవి పట్టణ ఆవాసాలుగా పునర్ వర్గీకరించడం కారణంగా నమోదైన పెరుగుదల
4) ఇప్పటికే ఉన్న పట్టణ ఆవాసాల సరిహద్దులు విస్తరించిన కారణంగా నమోదైన పెరుగుదల

**22. 2011 జనాభా లెక్కల ప్రకారం పట్టణ వర్గీకరణలను జతపర్చండి?**

| పట్టణ రకం | జనాభా |
|---|---|
| ఎ. టైర్-1 | 1. లక్ష లేదా అంతకంటే ఎక్కువ |
| బి. టైర్-2 | 2. 50,000-99,999 |
| సి. టైర్-3 | 3. 20,000-49,999 |
| డి. టైర్-4 | 4. 10,000-19,999 |
| | 5. 5000-9999 |

1) ఎ-1, బి-2, సి-3, డి-5
2) ఎ-1, బి-2, సి-3, డి-4
3) ఎ-1, బి-3, సి-2, డి-4
4) ఎ-1, బి-2, సి-5, డి-3

**23. కింది వాటిలో ఏ సామాజిక సంక్షేమ పథకాలు అవి అమలు చేస్తున్న మంత్రిత్వ శాఖలతో తప్పుగా జతపరిచినవి?**
ఎ. ఔషధ డిమాండ్ తగ్గింపునకు జాతీయ కార్యాచరణ ప్రణాళిక- విద్యా మంత్రిత్వ శాఖ
బి. ప్రధాన మంత్రి మాతృ వందన యోజన- సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ
సి. మధ్యాహ్న భోజన పథకం- విద్యా మంత్రిత్వ శాఖ
1) ఎ, బి 2) బి, సి
3) ఎ 4) బి

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-4, | 2-2, | 3-1, | 4-4, |
| 5-2, | 6-1, | 7-2, | 8-3, |
| 9-1, | 10-3, | 11-1, | 12-4, |
| 13-1, | 14-3, | 15-3, | 16-1, |
| 17-1, | 18-1, | 19-3, | 20-1, |
| 21-1, | 22-2, | 23-1. | |

పన్నాల
శ్రవణ్ కుమార్
ఎకనామిక్స్ ఫ్యాకల్టీ
9866709280
హైదరాబాద్

